

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## కిష్టాపూర్ గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ



**మేడ్చల్, ఏప్రిల్ 26. ప్రభాతవార్త** : పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్‌గ్రామంలో శనివారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి 26 మందిని పొట్టన బెట్టుకున్నఉగ్రవాదులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగాపలువురు డిమాండ్ చేశారు. మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు శైలజాహరినాథ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరుశరాం, సింగిల్ విండో డైరెక్టర్ సత్య నారాయణరెడ్డి, నాయకులు శ్రీనివాస్ గౌడ్, అర్జున్, రాంరెడ్డి, భాస్కర్, సత్య నారాయణ చారీ, స్వామి, జనార్ధన్‌రెడ్డి, బుచ్చిరాములు, కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజిరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, అక్బర్, రాంచంద్రారెడ్డి, రమేష్, సాగర్, అనిల్, అరవింద్, కృష్ణ, కుమార్ పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి రూ. 27లక్షల భారీ విరాళం...

**నందిగామ, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** పముఖ ఆధ్యాత్మికవేత్త, రియల్ ఎస్టేట్ వ్యాపారి, ఆపదలో సాపదలో అభాగ్యుల పాలిట ఆత్మబంధువుగా ఆదుకునే చెరుకు భారతి సర్వోత్తమ్ రెడ్డి దంపతులు చేగూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి శనివారం రూ. 27 లక్షలు విరాళం అందజేశారు. సాక్షాత్తు అంజనా దేవి కుమారుడు, శ్రీరామచంద్రుని ప్రియ శిష్యుడైన హనుమంతుని ఆలయ నిర్మాణానికి తన వంతు ఉడత భక్తిగా సేవ చేసే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ సందర్భంగా భారతి సర్వోత్తమ రెడ్డి దంపతులను అభినందిస్తూ గ్రామస్తులు శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంజం గౌడ్, రాజుగౌడ్ , మంకాల శ్రీశైలం , ఆవుల శివ , పబ్బే నరేందర్, ఎల్లికట్టె కృష్ణయ్య , నిరంజన్ గౌడ్, భాస్కర్ గౌడ్ , అన్నారం నర్సింహా, పబ్బే రవితేజ , వెంకట్ చారి , నరేష్, ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పాత విడిభాగాల బహిరంగ వేలం



వేలం పాటను పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, ప్రభాతవార్త:** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, విడి భాగాల బహిరంగ వేలంపాట విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో, జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ప్రత్యక్ష పర్యవేక్షణలో, పోలీస్ శాఖకు చెందిన వాహనాల పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు ఇతర పనికిరాని వాహనాల విడి భాగాల బహిరంగ వేలంపాట ను నిర్వహించారు. ప్రభుత్వ ఆస్తుల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ వేలం నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనల ు ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి పారదర్శకతతో ఈ బహిరంగ వేలం ప్రక్రియ ను నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఆధీనంలో ఉండి, వినియోగానికి పూర్తిగా పనికిరాని పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, ఇతర విడి భాగాల ు ఈ విధంగా వేలం వేయడం ద్వారా వాటిని నియమ నిబంధనల ప్రకారం తొలగించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వేలం ప్రక్రియ ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ముగిసిందన్నారు. వేలంలో పాల్గొని సహకరించిన వ్యాపారులందరికీ ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, ఆర్ఐ లు అంజాత్ పాషా, డేవిడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు లేకుండా చూడాలి -జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో ఎలాంటి పెండింగ్ కేసులు లేకుండా చూడాలని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. శనివారం జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు పెండింగ్ కేసుల పురోగతి వంటి ముఖ్యమైన అంశాలపై ఎస్పీ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, వాటి ప్రస్తుత స్థితి, పెండింగ్‌లో ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాల ు ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీసీటీఎన్ఎస్ 2.0 లో ఎలాంటి పెండింగ్ లేకుండా ఆన్లైన్ లో నమోదు చేయాలనీ సూచించారు. ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు డిజిటల్ సిగ్నిచర్ లు నమోదు చేయాలనీ, జిల్లాలో జరుగుతున్న దొంగతనాల నివారణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారుల ను ఆదేశించారు. ఈ మేరకు ఆయన పలు సూచనలు చేశారు. నేరాల తీవ్రత ను అంచనా వేయడానికి, నివారణ చర్యలు చేపట్టడానికి వీలవుతుందన్నారు. పెట్రోలింగ్ వాహనాలు (పెట్రో కార్స్), బ్లూ కోల్ట్స్ నిరంతరం రాత్రింబగళ్లు గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. అ నుమానాస్పద వ్యక్తులు, ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గతంలో నేరాలలో పట్టుబడిన అ నుమానితులు, బహిష్కరించబడిన వ్యక్తులు, రౌడీ షీటర్ల కదలికల ు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వారిపై ప్రత్యేక దృష్టి సారించి, వారు మళ్లీ నేరాలకు పాల్పడకుండా నిరోధించాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎస్పీలు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్‌ఓ లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రేపు ధారూర్ లో భూ భారతిపై అవగాహన సదస్సు

**ధారూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:**

ధారూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ ఆదేశాల మేరకు భూ భారతి-నూతన ఆర్వోఆర్ చట్టం-2025పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సజీద బేగం తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జిల్లా అధికారులు హాజరవుతారని ఆమె తెలిపారు. మండలంలోని 34 గ్రామ పంచాయతీ లకు చెందిన రైతులు, అధిక సంఖ్యలో పాల్గొని వారి సూచనలు సలహాలు చెప్పి నివృత్తి చేసుకోవాలని ఆమె తెలిపారు.

## భూసమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి....

**రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి**

**కొత్తూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** :భూసమస్యల సత్వర పరిష్కారం కోసమే నూతనంగా భూభారతి చట్టాన్ని తెచ్చామని రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి(రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్)చట్టం 2025పై అవగాహన సదస్సును రంగారెడ్డి జిల్లాలోని కొత్తూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ నారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. అర్హులందరూ చట్టాన్ని సద్వినియోగం చేసుకుని హక్కులను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో సరిత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో అరుందతి, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, సీఐ నర్సింగ్‌రావు, వైస్ చైర్మెన్ డోలీ రవీందర్, నాయకులు జండగూడెం సుదర్శన్‌గౌడ్, ఇబ్రహీం, రఘునాయక్, కొత్తూర్ మండల పార్టీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, సీనియర్ నాయకులు శేఖర్‌రెడ్డి, వీరమోని దేవేందర్, అంబటి ప్రభాకర్, దయాకర్‌గుప్తా, చిల్కమర్రి నరసింహా, ఎర్రోళ్ల జగన్, పీర్లగూడెం మహేష్, జెనిగ జగన్ ఉన్నారు.

## విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై జాగ్రత్తలు

**మేడ్చల్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**పరీక్షలఫలితాలవెల్లడ నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి తెలిపారు. శనివారం ఆమె పేర్కొంటూ విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత అనుభవాల ప్రకారం పరీక్షల ఫలితాల సమయంలో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని దురదృష్టవశాత్తు కొన్ని సందర్భాల్లో తీవ్ర ఆందోళన ఏర్పడి ఆత్మహత్య ప్రయత్నాలకు దారితీసిన ఉదంతాలు కూడ చూశామన్నారు. ఇంలాంటి భాదాకరమైన ఘటనలు మరల జరగకుండ ఉండేందుకు బాధ్యతతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ దిశగా భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా ప్రారంభించిన "టెలిమానస్" సేవను డాక్టర్ ఉమాగౌరి వివరించారు. . వారు సమస్యను వినటమే కాదు అవరమైన మార్గదర్శకతను మద్దతును అందిస్తారని అన్నారు. టెలిమానస్ కేవలం హెల్ప్‌లైన్‌నే మాత్రమే కాదని, ఇది ఒక స్నేహపూర్వక మద్దతు వ్యవస్థ అని, అవసరమైన సందర్భాల్లో మరింత ప్రత్యేక మానసిక ఆరోగ్య జోక్యాలకు సంబంధిత సదుపాయాలకు కూడ సూచిస్తారన్నారు. ఫలితాలపై ఆధారపడకుండా విద్యార్థులు ఎదుర్కొనే ప్రతి సవాల్‌లో మేము వారికి పక్కన ఉన్నామని, అవసరమైతే టెలిమానస్‌ను సంప్రదించటంలో ఏ మాత్రం వెనకఅడుగువద్దన్నారు. టెలిమానస్ హెల్ప్‌లైన్ నెంబర్లు 14416లేదా 1800-891-4416 ఈ సేవలను వినియోగించటం ద్వారా విద్యార్థులు భయపడకుండ తమ భావాలను వ్యక్తం చేసేందుకు సహాయం కోరేందుకు మరింత సులభతరం అవుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. పరీక్షల ఫలితాలు విద్యార్థుల జీవితాన్ని నిర్ణయించవని, ప్రతి ఒక్కరి విలువ అనేది ఒక్క ఫలితంతో కొలవలేనిదని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి స్పష్టం చేశారు.

## వృద్ధురాలు మృతి: కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి ఏప్రిల్ 26 ,ప్రభాతవార్త;**తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన వట్టెల మాసమ్మ(60) అనే వృద్ధురాలు శనివారం నాడు మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ నుంచి మృతురాలి కుటుంబ సభ్యులకు 3000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కటికల యాదయ్య, సర్పంచి యాదయ్య, ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ శ్రీశైలం యాదవ్ ఆంజనేయులు కొమరయ్య అంజయ్య మల్లేష్ సురేష్ మధు మహేష్ కుమార్ తదితరులున్నారు. దేవుని పడకల్లోతలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో శనివారం నాడు కానుగుల పాపయ్య అనే వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ కడే మోని శ్రీశైలం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులర్పించి నారు. అనంతరం తన వంతు వ్యక్తిగతంగా 3 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి తరపున 3000 రూపాయలు, శ్రీనివాస్ రెడ్డి 4000 రూపాయలు చొప్పున మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడెమోని శ్రీశైలం కానుగుల జంగయ్య, రాజమోని శంకర్ ,మల్లేష్, కుమార్, మల్లేష్ ,తిరుపతి తదితరులున్నారు.

# ధరణి కంటే వెయ్యి రెట్లు మెరుగైన భూభారతి: కలెక్టర్

### కోర్టు పరిధిలోని అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తాం: జిల్లా స్థాయిలోనే అన్ని పరిష్కారాలు

**దుద్యాల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** భూ భారతి చట్టం.. రైతులకు చుట్టం.. లాంటిదని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన భభారతి చట్టంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రైతుల భూములకు సంబంధించి ఏదైనా సమస్య ఏర్పడితే ధరణిలో సవరించడానికి గాని పరిష్కారం చేయడానికి జిల్లా స్థాయిలో అవకాశాలు తక్కువగా ఉండేవి, ధరణిలో రిజిస్ట్రేషన్ చేసుకున్న భూముల్లో తప్పులు దొర్లితే వాటి పరిష్కారాలు జరిగేవి కావు, అందుకు సంబంధించిన ఎంతోమంది రైతులు తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ నేటికీ తిరుగుతున్నారు. వాటిని పరిష్కరించేందుకు జిల్లా స్థాయి అధికారులకు పూర్తిస్థాయి బాధ్యతలు ఉండేవి కావన్నారు. అయినా ఫిర్యాదుల ు దృష్టిలో ఉంచుకొని సమస్యలు పరిష్కారం చేస్తున్నామన్నారు. గతకొన్ని సంవత్సరాల క్రితం నుండి వికారాబాద్ జిల్లాలో దాదాపు 15 వేల భూ సమస్యలు, ఫిర్యాదులు ఉన్నాయని వాటిని కిందిస్థాయి అధికారుల నుండి కలెక్టర్ వరకు విభజించి పరిష్కారం చేసుకుంటూ వచ్చామన్నారు. నేడు ఇంకా 5000 వరకు సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని, 10వేల ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. గత కొన్నేళ్లుగా కాస్తులో ఉండి పట్టా లేకున్నటువంటి భూ సమస్యలు తహసిల్దార్ పరిశీలించి పరిష్కారం చేసుకునే అవకాశం ఉందన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూ సమస్యలు తప్ప మిగతా అన్ని రకాల సమస్యలకు భూ భారతిలో పరిష్కార మార్గాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. వారసత్వం చట్టం ద్వారా వారసులకు భూములు దక్కేందుకు అవకాశం భూ భారతి చట్టంలో రూపొందించారు. తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ కిషన్, ఎంపీడీవో మహేష్ కుమార్, ఏవో నాగరాజు, డిటి వీరేష్ బాబు, ఆర్ఐ నవీన్, ఎంపీఓ సత్యనారాయణ, ఏఈవోలు రేణుక, జ్యోతి, మాణిక్యేశ్వరి, భావన, రెవె న్యూ సిబ్బంది పకీరప్ప, ఉషప్ప, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అవుటి శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేర్గు వెంకటయ్య, పిఏసిఎస్ డైరెక్టర్లు ఖలీల్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్, నాయకులు యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, ఖాజ, రవీందర్ రెడ్డి, అనంతయ్య, కృష్ణ సత్యనారాయణ, నరసింహులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో నిర్మిస్తున్న మండల సమీకృత భవనాల నిర్మాణ ప నుల ు కలెక్టర్ ప్రతిక్ జైన్ పరిశీలించారు. పనుల్లో వేగం పెంచాలని నాణ్యత ప్రమాణాల ు పాటించాలని సూచించారు.



భూభారతి అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

### భూభారతిలో అన్ని భూసమస్యల పరిష్కారంకు అవకాశం

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

త్వరలో ఇక మీ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు నిర్వహించే రెవెన్యూ సదస్సులో ధరఖాస్తులు చేస్తే వాటికి శాశ్వత సత్వర పరిష్కారం లభిస్తుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా దుండిగల్-గండిమైసమ్మ మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ భూ సమస్యలన్నింటికి ఈ చట్టంలో పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. భూభారతి పరిధిలో లేని సమస్యలకు తగు సూచనలు రెవెన్యూ అధికారులు ఇస్తారని అన్నారు. భూధాన్, ఇనాం చట్టాల ద్వారా కలిగే సమస్యల పట్ల సదస్సు ఏర్పాటు చేస్తామని రెవెన్యూ మంత్రి తెలిపారని ఆయన అన్నారు.

దాదాపు 20నుంచి 25వరకు భూచట్టాలు ఉన్నాయని, వాటన్నింటికి క్రోడీకరించి ఒక నూతన చట్టాన్ని తీసుకరావాలని రెవెన్యూ మంత్రి ఆలోచనలో ఉందన్నారు. రైతులకు ఉపయోగపడేలా అన్ని చట్టాలను కలిపి సింగిల్ రెవెన్యూ చట్టం త్వరలోనే తీసుకరావటం జరుగుతుందన్నారు. ధరణిలో రెవెన్యూ శాఖ చేతులు కట్టేసినట్లు అయిందన్నారు.

ఈ భూభారతితో రైతుల భూస్వాముల భూసమస్యలు తీర్చే అధికారం రెవెన్యూ అధికారులకు ఈ చట్టంలో ఇవ్వటం జరిగిందన్నారు. రెవెన్యూ, జిహెచ్ఎంసి, హెచ్ఎండిఎ హైడ్రా అన్ని శాఖల సమన్వయంతో ఎంక్రోచ్‌మెంట్ సమస్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ సదస్సులో మీరు అందించిన సూచనలను భూభారతిలో తీరని సమస్యలను, సూచనలను ప్రభుత్వ దృష్టికి తీసుకవెళతామని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు.

ఈ సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి భూభారతి చట్టంకు సంబంధించి అవగాహన కల్పించారు. త్వరలో మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో భూసమస్యలు ఉంటే అప్పీలు ధరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఈ సదస్సులోయ మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంధాయల సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఆర్డీఓ శ్యాంప్రకాశ్, దుండిగల్ తహసీల్దార్ మతిన్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



భూభారతి సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్,పాల్గొన్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

## నవీన విద్యా పద్ధతుల ద్వారా అవకాశాలు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** విద్యార్థులు నవీన విద్యాపద్ధతుల ద్వారా అవకాశాలను పెంపొందించుకోవాలని జెఎన్‌టియుహెచ్ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.రాజగోపాల్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్‌లోని కొమ్మూరి ప్రతాపరెడ్డి కళాశాలలో శనివారం ప్రత్యేకమైన ఎక్స్‌ఫర్ట్ టాక్ కార్యక్రమం నిర్వహించారు. జెఎన్‌టియు మాజీ వైస్‌చాన్సలర్ రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై 'నవీన విద్యాపద్ధతుల ద్వారా అవకాశాలను పెంపొందించడం-ఎన్‌ఈపీ 2020పై అవగాహన' అనే అంశంపై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆరోహణ 2025 ఆటో ఎక్స్‌పో 2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాల పట్ల విద్యార్థులు, సిబ్బంది కొత్త ఉత్సాహం నింపుతాయని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది కొత్త దిశగా ఆలోచించేలా ప్రేరణ ఇచ్చిందని, ఎన్‌ఈపీ 20202 లోని ముఖ్యమైన మార్పులను వివరించే కార్యక్రమంగా నిలిచిందన్నారు. కేపీఆర్‌ఐటీ డైరక్టర్ సుధీర్‌ప్రేమ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్.శ్రీనివాస్‌రెడ్డిలు మాట్లాడుతూ పలు అంశాలపై వివరించారు. సుగుణ హాజరై కేపీఆర్‌ఐటిసిఓఈలో మహిళల రక్షణ సెల్‌ను ప్రారంభించారు. మహిళల భద్రత, సంక్షేమం పట్ల సంస్థ తీసుకున్న మరో ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు.




కేపీఆర్‌ఐటీలో ఆరోహణ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

## మా భూమిని మాకు ఇప్పించండి మహ ప్రభో..

**చేవెళ్లఏప్రిల్26, ప్రభాతవార్త** :అంతారం గ్రామంలో మా భూమిని మాకు ఇప్పించండి మహ ప్రభో అంటూ అంతారం గ్రామానికి చెందిన దళితులు చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణకు లబో.. దిబో..మంటు మొర పెట్టుకున్నారు. శనివారం అంతారం గ్రామానికి చెందిన సుమారు 50 మంది దళితులు పెద్ద ఎత్తున చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణను కలిసి ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన తమ భూమిని ఇప్పించాలని వినితి పత్రం సమర్పించారు. అంతారం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 185లో సుమారు 15 ఎకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఫాం హౌజ్‌ను నిర్చించుకున్నారని పిర్యాదు చేశారు. అంతారం గ్రామానికి చెందిన దళితులకు ప్రభుత్వం వ్యవసాయం చేసుకుని జీవనం సాగించుకునేందుకు ఇచ్చిందని, తమను బెదిరించి తమ భూమిని తీసుకుని కబ్జా చేసిన ప్రభుత్వ భూమిని కబ్జా చేరనుండి విడిపించాలని కోరారు. ప్రభుత్వ భూమిలో ఫాంహౌజ్‌లను నిర్మించున్నారని, తమకు న్యాయం చేయాలని కోరారు. దళితులకు చెందిన భూమిని దళితులకు ఇప్పించాలని తహసీల్దార్ క్రిష్ణను వెడుకున్నారు. గజం ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే గ్రామాలల్లో రెవెన్యూ అధికారుల చర్యలు తీసుకుంటారని, అలాంటిది అంతారం గ్రామంలో సర్వేనంబర్ 185లో సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన ఎకంగా ఫాంహౌజ్‌ను నిర్మిస్తే ఎందుకు పట్టించుకోవడంలేదని అంతారం గ్రామానికి చెందిన దళితులు ప్రశ్నించారు. అంతారం గ్రామంలోని సర్వేనంబర్ 185లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి న్యాయం చేస్తామని చేవెళ్ల తహసీల్దార్ క్రిష్ణ అంతరం గ్రామ దళితులకు హమి ఇచ్చారు.

## బీరప్ప పండుగ ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొనాలి..

**కొత్తూర్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త** :

బీరప్ప పండుగ ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొనాలని ఆలయ ధర్మకర్త ఎమ్మె సత్యనారాయణ పిలుపునిచ్చారు. కొత్తూర్ మండలం శేరిగూడభద్రాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఈనెల 30నుంచి వచ్చే నెల 8వరకు బీరప్ప పండుగ ఈ ఉత్సవాల నేపథ్యంలో సాంప్రదాయంగా నిర్వహించే జోగెత్తడం(ఇంటింటికి వెళ్లి బియ్యం, డబ్బులు సేకరించడం) కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. గొంగడి ధరించి డోలు వాయిస్తూ ఇంటింటికి వెళ్లి ధాన్యం, డబ్బులు సేకరించి ఉత్సవాల్లో గ్రామస్తులను భాగస్వాములుగా చేశారు. ఈసందర్భంగా ఉత్సవ కరపత్రాలను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో పెద్ద కుర్మ ఎమ్మె దర్శన్, సెల్వాజి, బి.శ్రీనివాస్ ,సంఘం అధ్యక్షులు ఎమ్మె అజయ్ తదితరులు ఉన్నారు.

# ఇదేం మాయో.. రైతులు భూమి అమ్మనేలేదు..

### శీ అన్న ఇన్ఫ్రా ప్రాజెక్టు మాయాజాలం -35 ఎకరాలలో వెంచర్ అంటూ ప్రచారం -రోజుకో బోగస్ సంస్థలు

### బోర్డులు తిప్పేస్తున్న ఈ రోజుల్లో ఈ రియాల్టర్లు

**రంగారెడ్డి అర్బన్, ఏప్రిల్26, ప్రభాతవార్త**

అదేదో తెలుగు సినిమాలో తనదే చార్మినార్ అంటూ పట్నం వచ్చిన అమాయకుడిని ఓ మోసగాడు బురిడీ కొట్టించిన చందంగా రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామ రెవెన్యూ శివారులో సుమారు 35 ఎకరాల భూములను కొన్నట్టు , వెంచర్ చేసినట్లు రంగురంగుల బ్రోచర్లతో కొనుగోలుదారులను ఆకర్షించి కోట్ల రూపాయలు కాజేసి బురిడీ కొట్టే ప్రయత్నం చేస్తున్నారు హైదరాబాద్ కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ సంస్థ. వివరాలలోకి వెళితే.. మాడుగుల మండలం ఆర్కపల్లి గ్రామ శివారు సర్వె నెంబర్ 282లో 11మంది రైతులకు 11.26గుంటలు, సర్వే నెంబర్244లో12మంది రైతులకు 7.17 గుంటల సర్వే నెంబర్ 245లో10మంది రైతులకుగాను 2.05గుంటలు, సర్వే నెంబర్246లో18మంది రైతులకు12.06గుంటల, మొత్తంసర్వే నెంబర్లలో సుమారు 33.04 ఎకరాల ఇనాం భూములను గతంలో ప్రభుత్వం కులవృత్తిదారులకు పంపిణీ చేసింది. అయితే ఇందులో కొంతమంది ఓఆర్సి తీసుకోగా మరి కొంతమంది తీసుకోలేకపోయారు. అయితే కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ భూములపై కన్నేసి సదరు రైతులకు తెలియకుండానే , సదరు రైతుల భూములను కొనకుండానే ఏకంగా వెంచర్ చేస్తున్నట్లు రంగురంగుల బ్రోచర్లు ముద్రించి ప్రచారం చేస్తూ ప్లాట్లు విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. వాస్తవంగా ఆ సర్వే నెంబర్లలో వెంచర్ కు సంబంధించిన ఎలాంటి ఆనవాళ్ళు గాని, అభివృద్ధి పనులు కనిపించకపోగా తమ భూముల్లో వెంచర్ ఏర్పాటుచేసినట్లు ముద్రించిన బ్రోచర్లు చూసిన రైతులు ఖంగు తిని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలా వుండగా రైతులనుండి భూమి కొనుగోళ్ళు చేయకుండానే బ్రోచర్లు ముద్రించిన రియాల్టర్లు సదరు వెంచర్ సాగర్ హైవేకు ఆనుకొని ఉందని, చింతపల్లి సాయిబాబా టెంపుల్ కు అతి దగ్గరలో ఉందని, ట్రిబుల్ ఆర్ , గ్రీన్ ఫీల్డ్ రోడ్, ఫోర్త్ సిటీ దగ్గరలో ఉన్నాయని, అదేవిధంగా రతన్ టాటా రోడ్, అమెజాన్ టాటా సెంటర్, కంపెనీలు అందుబాటులో ఉంటాయంటూ బ్రోచర్లో ముద్రించి కొనుగోలుదారులను ఆకట్టకునే ప్రయత్నాలు సాగిస్తున్నారు. అయితే రంగురంగుల బ్రోచర్లతో ఎవరిని బోల్తా కొట్టించడానికి పన్నగం పండుతున్నారో వీరి మోసానికి ఎవరు బోల్తా పడతారో వేచి చూడాలి. వారిప్రయత్నాలకు అధికారులు అడ్డుకట్ట వేస్తారా వేచి చూడాలి.



వెంచర్ చేసిట్లు వస్తున్న వ్యవసాయ భూమి

వెంచర్ ఏర్పాటు మా దృష్టికి ఏం రాలేదు -వేజన్న, మండల పంచాయతీ అధికారి ఆర్కపల్లిలో వెంచర్ ఏర్పాటు విషయం మా దృష్టికి రాలేదు. గ్రామ పరిధిలో ఎలాంటి వెంచర్ కు సంబంధించి పొజిషన్ ఏం లేదు. అక్రమంగా వెంచర్ ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం. మేము మా భూమి ఎవరికీ అమ్మ లేదు విక్రమాచారి, బాధిత రైతు, ఆర్కపల్లి ....

మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి శివారులో నాకు భూమి ఉంది. మాకు తెలికుండా ఎవరో వెంచర్ చేసినట్లు తెలిసింది. మేము మా భూమి ఎవరికి అమ్మలేదు. మా భూమిలో వెంచర్ చేసినట్లు బ్రోచర్ చూసి ఆశ్చర్యానికి గురయ్యాము.

